క్లుప్తంగా

నేడు బూచేపల్లి ప్రచారం ప్రారంభం

దర్శి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక 1వ వార్డులో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఎన్నికల ప్రచారం సోమవారం ప్రారంభించనున్నారు. ఉదయం 6 గంటలకు స్థానిక శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజకార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని.. బూచేపల్లి కార్యాలయ ప్రతినిధి సందిరెడ్డి నరేంద్రరెడ్డి తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు.

నేడు చందవరంలో మన ఊరికి మన శివన్న

దొనకొండ: మండలంలోని చందవరం గ్రామానికి దర్శి నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మన ఊరికి మన శివన్న కార్యక్రమానికి సోమవారం విచ్చేయుచున్నాడని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజలు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గుంటూరు వెళ్లి పింఛన్ అందజేత



గుంటూరులో పింఛను డబ్బు ఇస్తున్న వలంటీర్ శివ

కంభం: మండలంలోని జంగంగుంట్ల గ్రామానికి చెందిన మారెళ్ళ వెంకట సుబ్బయ్య అనే వృద్ధుడు ఇటీవల అనారోగ్యానికి గురై గుంటూరు లలితా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. గ్రామ వలంటీర్ శివ పింఛన్ డబ్బును ఆదివారం గుంటూరులో అందజేశాడు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

యర్రగొండపాలెం: సరా 4వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం ఆడిటోరియంలో సోమవారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తారని పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపారు. ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని చెక్కులను పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొనాలని ఆయన కోరారు.

వైభవంగా రామాలయ నైవేద్యం వేడుక



కలశం ఊరేగింపులో పోలిరెడ్డి దంపతులు

పొదిలి: స్థానిక ప్రభుత్వ కళాశాల రోడ్డులో వేంపాటి పోలిరెడ్డి తన సొంత నిధులతో సీతారామ సమేత ఆలయాన్ని ఇటీవల పునర్నిర్మించారు. ఆలయంలో ఆదివారం 41 రోజుల నైవేద్యం వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పోలిరెడ్డి, రమణమ్మ దంపతులు ఆలయంలో ప్రత్యేక హోమ, అభిషేక పూజలు చేశారు. అనంతరం కలశ ఉత్సవం నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

తర్లుపాడులో సామాజిక తనిఖీ ప్రజావేదిక



మాట్లాడుతున్న పీడీ శీనారెడ్డి, పక్కన ఎంపీపీ భూలక్ష్మి, అధికారులు

తర్లుపాడు: మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై ఆదివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పీడీ శీనారెడ్డి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి వరకూ చేపట్టిన వివిధ రకాల పనుల వివరాలను అధికారులు వెల్లడించారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, ఏపీఓ నాగరాజు, ఈసీ పెద్దయ్య, అంబుడ్స్‌మెన్ సభ్యులు, విజిలెన్స్ అధికారులు, సోషల్ ఆడిట్ సభ్యులు, వివిధ గ్రామాలు సర్పంచ్‌లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధి కోసం మేము సైతం



చైతన్యను సన్మానిస్తున్న విద్యార్థి విభాగం

కొనకనమిట్ల: జగనన్న కోసం వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం పనిచేస్తోందని జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ ఏలూరి సంజీవరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, జిల్లా అధ్యక్షుడు రేలా అమర్నాథ్‌రెడ్డిని కలిసి పార్టీ అభివృద్ధికి చేస్తున్న కృషిని సంజీవరెడ్డి వివరించారు. జిల్లా విద్యార్థి విభాగం తరఫున రాష్ట్ర నాయకులను సన్మానించారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం



బూచేపల్లి వెంకాయమ్మ,శివప్రసాదరెడ్డిని సన్మానిస్తున్న మహిళలు



ఆర్యవైశ్య మహిళలతో ముచ్చటిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: ఆర్యవైశ్యులందరికీ అండగా ఉంటూ వారి వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడతానని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జిడాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. పొదిలి రోడ్డులోని పానుగంటి వారి నివాసం వద్ద బూచేపల్లి కుటుంబ సభ్యులతో ఆత్మీ సమ్మేళనాన్ని పానుగంటిరజనీ కోటీశ్వరరావు అధ్యక్షతన శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో 20 సంవత్సరాలుగా తమ తండ్రి బూచేపల్లి సుబ్బారెడ్డిని ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిపించారని, ఆతరువాత బూచేపల్లి శివప్రసాదరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి తమ కుటుంబానికి అండగా ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో కూడా శివప్రసాదరెడ్డి పోటీచేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అవకాశం కల్పించారని చెప్పారు. ఆర్యవైశ్యులందరూ మంచి మనసుతో ఓట్లేసి అత్యధిక మెజార్టీతో బూచేపల్లి శివప్రసాదరెడ్డి గెలిపించాలని కోరారు. ఆర్యవైశ్యులకు ఎటువంటి అవసరాలున్నా నేరుగా తమను కలిసి తమ అవసరాలు తీర్చుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు దేవతి గుప్తా, చీదెళ్ల బసవయ్య, పరుచూరి సుబ్బయ్య, రాఘవ, కొత్త చెంచురామారావు, దేవతి సురేష్, మునగా అరుణ్ కుమార్, సూరే పూర్ణ, దేవతి రాజేష్, సముద్రాల రామకృష్ణ, దేవతి రవికుమార్, సముద్రాల నాగేశ్వరరావు, సముద్రాల గురవారావు, మునగా శ్రీనివాసరావు, దేసు జాలేశ్వరరావు, కొత్త వెంకట అయ్యపుశెట్టి, పెండ్యాల సాంబశివరావు, దేవతి ప్రమీల, రజని, దేవతిరాధ, కొల్లా శివ, సముద్రాల లక్ష్మి, దేసు సంధ్య, కోటా రమణ, పరుచూరి ప్రభ, ఇందిర, నాగలక్ష్మి, అన్నా కుమారి, దర్శి మాధవి, కప్పల అరుణ, వరలక్ష్మి, భారతి, అరుణ, పత్తి, రాజేశ్వరి, సత్యవతి, మారం భగవద్గీత పాల్గొన్నారు.

డ్రైవర్లు బాధ్యతతో వ్యవహరించాలి



చంద్రశేఖర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న మండల డ్రైవర్లు



జబీవుల్లాను పరామర్శిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపత్రి

పెద్దదోర్నాల: వృత్తుల్లో కెల్లా డ్రైవర్ వృత్తి ఎంతో బాధ్యతతో ముడి పడి ఉంటుందని యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపత్రి చంద్రశేఖర్ కొనియాడారు. ఆదివారం మండల కేంద్రంలోని సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంటకరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యం చేర్చే బాధ్యత డ్రైవర్లదేనన్నారు. పలువురు డ్రైవర్లకు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి దూదేకుల రసూల్ డ్రైవర్ల ఇళ్ల స్థలాల కోసం 1 ఎకరా 50 సెంట్ల భూమిని ఇన్‌చార్జి తాటిపత్రి చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం డ్రైవర్లకు ఐడీ కార్డులను ఆయన పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ అమిరెడ్డి రామిరెడ్డి, సేఫ్టీ డ్రైవర్సు అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ షెక్షావలి, కాశీ, ఆఫీస్ ఇన్‌చార్జి శాశింవలి, జనరల్ సెక్రటరీ రమేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ శేషు, ఈసీ బట్టు లక్ష్మీనారాయణ, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ డి.ఖాసింవలి, సర్పంచ్ చిత్తూరి హారిక, వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు వెన్నా కాశిరెడ్డి, జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా గుమ్మా యల్లేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దర్శనం నాగయ్య, చంద్రకాంత్ నాయక్, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ, కోటిలింగం, మొద్దు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. 150 మంది డ్రైవర్లను పార్టీలోకి ఆహ్వానించారు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి పరామర్శ

యర్రగొండపాలెం: మండల సచివాలయాల కన్వీనర్, వైఎస్సార్ సీపీ నాయకుడు సయ్యద్ జబీవుల్లాను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ఆదివారం పరామర్శించారు. జబీవుల్లాకు గుండెనొప్పి రావడంతో ఇటీవల చికిత్స చేయించుకుని వచ్చారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష, సొసైటీ అధ్యక్షుడు మేడగం వెంకటరెడ్డి, మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఎం.ఆదిశేషు, వెన్నా మోహన్‌రెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్లమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమ పూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

సీఐ, ఎస్ఐలకు సన్మానం



సీఐ, ఎస్ఐని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కొనకనమిట్ల: నూతనంగా బాధ్యతలు చేపట్టిన పొదిలి సీఐ మల్లికార్జునరావు, బదిలీ అయిన ఎస్ఐ బ్రహ్మనాయుడును ఆదివారం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, గరిమినపెంట సర్పంచ్ దొంతిరెడ్డి జయమ్మ చినరామిరెడ్డి సీఐ, ఎస్ఐలను కలిసారు.

రికార్డులు పరిశీలించిన సీఐ

కొనకమనిట్ల పోలీస్ స్టేషన్‌ను ఆదివారం పొదిలి సీఐ పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఎస్ఐ బ్రహ్మనాయుడును అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఏఎస్ఐ గోపాలకృష్ణ, పోలీస్ సిబ్బంది సీఐని సన్మానించారు.

చెట్టును ఢీకొట్టిన కారు

- యువతి మృతి, ఆమె సోదరుడికి గాయాలు



మృతి చెందిన సంధ్య

పొదిలి రూరల్: రన్నింగ్‌లో ఉన్న కారు స్టీరింగ్ రాడ్ లాక్ కావడంతో అదుపు తప్పి చెట్టును ఢీకొట్టడంతో ఓ యువతి మృతి చెందగా, ఆమె సోదరుడికి గాయాలయ్యాయి. ఈ విషాద ఘటన పొదిలి మండలంలోని కాటూరివారిపాలెం సమీపంలో ఒంగోలు-కర్నూలు రోడ్డులో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. కనిగిరి మండలం పానుగోడు గ్రామానికి చెందిన మాలపాటి అశోక్‌రెడ్డి,మాలపాటి సంధ్య(24) అన్నాచెల్లెలు. వీరిద్దరూ కారులో ఒంగోలు నుంచి కనిగిరికి వెళ్తున్నారు. అశోక్‌రెడ్డి కారు నడుపుతుండగా, అతని చెల్లెలు పక్కనే కూర్చుంది. మార్గమధ్యంలో కాటూరివారిపాలెం సమీపంలో కారు స్టీరింగ్ రాడ్ ఒక్కసారిగా పట్టుకుపోవడంతో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కొన ఊపిరితో ఉన్న సంధ్యను పొదిలి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మధ్యలోనే తుది శ్వాస విడిచింది. అశోక్‌రెడ్డికి పొదిలి ప్రభుత్వ ఆసపత్రిలో ప్రథమ చికిత్స అందించారు.

సమష్టి కృషితో అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతన్న ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు

తాళ్లూరు (ముండ్లమూరు): అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టి కృషితో మండల అభివృద్ధికి పాటుపడదామని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో తరచూ వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవడం వలన రైతులకు ఇబ్బంది జరుగుతుందన్నారు. వ్యవసాయాధికారి ప్రసాదరావు, విద్యుత్‌శాఖ ఏఈ వీరబ్రహ్మం, ఎంఈఓ సుబ్బయ్య, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ వాలీ, ఏఈ కోటిరెడ్డి, వైద్యాధికారులు శ్రీకాంత్‌రెడ్డి, రాజేష్, ఎంపీడీఓ కె. యుగకీర్తి, వైస్ ఎంపీపీ ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, ప్రియాంక నాగార్జున రెడ్డి, ఈఓఆర్డి కేజీఎస్ రాజు, సీడీపీఓ భారతి, ఏపీఓ మురళి, సర్పంచ్‌లు,ఎంపీటీసీసభ్యులుపాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు



ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియన పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మినాకుమార్

త్రిపురాంతకం: ప్రజా సమస్యల పరిష్కారానికి మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మండలంలోని గ్రామాల్లో పర్యటించారు. త్రిపురాంతకం మండలం లేళ్లపల్లి, దువ్వలి, రామసముద్రం, మిట్టపాలెం గ్రామాల్లో నీటి సమస్యపై ప్రజల నుంచి సమాధానం రాబట్టారు. ఇటీవల ప్రభుత్వం నీటి సరఫరా ట్యాంకర్లు నిలుపుదల చేయడంతో ఆప్రాంతాల్లో నీటి సమస్య ఎంతమేర ఉందన్నదానిపై ప్రశ్నించారు. గ్రామాల్లో ఉన్న బోర్లు కేవలం పది నిమిషాలు మాత్రమే నీటిని అందిస్తాయని తదుపరి నీరు రాక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. గ్రామాల్లో ఫ్లోరైడ్ వాటర్ సమస్య ఉందని వివరించారు. త్రిపురాంతకం నుంచి మినరల్ వాటర్ తెచ్చుకుటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య వెంటనే పరిష్కరిస్తామని రాహుల్‌మీనా తెలిపారు. ప్రభుత్వ భూములపై వివరాలు అడిగి రెవెన్యూ అధికారుల ద్వారా తెలుసుకుని వాటిని రక్షించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డిప్యూటీ తహసీల్దార్ భ్రమరాంభ, వీఆర్ఓ శివలింగయ్య, పంచాతీ కార్యదర్శి శ్రావణి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రామకృష్ణ ఉన్నారు.

ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

పెద్దారవీడు: మండలం పరిధిలో తోకపల్లి, చట్లమిట్ల సచివాలయంలో ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మినాకుమార్ ఆకస్మికంగా ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఇంటి నిర్మాణం కోసం ఇచ్చినటువంటి సెంటున్నర ఇంటి స్థలాల పట్టాల రిజిస్ట్రేషన్ రెవెన్యూ అధికారులు, సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో చేయాలని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ రాజేష్, వీఆర్వో తేజా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సమావేశం



అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైస్ ఎంపీపీ

కొనకనమిట్ల: మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు వారి శాఖల తరఫున సమగ్ర సమాచారంతో సమావేశానికి రాకపోవటంపై వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉపయోగ పనులు చేపట్టాలని, గత సమావేశంలో సభ్యులు వెల్లడించిన పలు సమస్యలు ఇంతవరకు పరిష్కరించలేదని, అలాంటపుడు సమావేశాలు ఎందుకని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్ అధ్యక్షతన శుక్రవారం మండల సమావేశం నిర్వహించారు. సమావేశం ఆసాంతం వాడీవేడిగా సాగింది. అధికారుల పనితీరును జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, వద్దిమడుగు సర్పంచ్ పిన్నిక పిచ్చయ్య ఆక్షేపించారు. సచివాలయ సిబ్బంది స్పందించడం లేదని, ఉపాధి హామీ పథకం సిబ్బంది సమగ్ర సమాచారం అందించలేదని వైస్ ఎంపీపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. వద్దిమడుగు, నాగిరెడ్డిపల్లి, ఇరసలగుండం గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు అవసరమని గడచ గడగపలో వచ్చిన నిధులు కేటాయించినప్పటికీ అధికారులు స్పందించలేదని సభ్యులు మండిపడ్డారు.

ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ అధికారులు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు నారాయణస్వామి, ప్రసన్న రంగలక్ష్మి, డాక్టర్ నరేంద్ర, అమూల్య, డాంగేషరీఫ్, బుల్లెన్నరావు, ఈశ్వరమ్మ ప్రగతి నివేదికలను వివరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ జనార్దన్, గొంగటి జెనీఫా, సొసైటీ చైర్మన్‌లు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మండలంలో ఆర్‌డీఓ పర్యటన



ఇండ్లచెరువులో ప్రజలతో మాట్లాడుతున్న ఆర్‌డీఓ

దొనకొండ: మండలంలోని పలు గ్రామాల్లో కనిగిరి ఆర్‌డీఓ జాన్ నిర్విణ్ ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన వద్దిపాడు, సంగాపురం, ఇండ్లచెరువు గ్రామాల్లో తిరిగి ప్రజల సమస్యలు అడిగి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. మా గ్రామాలకు నీటి సమస్య ఎక్కువ ఉందని, బోర్లు అడుగంటి తాగునీటికి ఇబ్బందిగా ఉందని, నాలుగు రోజుల నుండి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీరు నిలుపుదల చేశారని, దీంతో తాగునీటికి, పశువులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ప్రత్యక్షంగా వారి గోడు వినిపించారు. స్పందించిన ఆయన నివేదికను కలెక్టర్ దినేష్‌కుమార్‌కు వినతి పత్రం ద్వారా తెలియజేస్తామన్నారు. ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ పాల్గొన్నారు.

హాస్టల్‌లను తనిఖీ చేసిన ఎంపీపీ

కంభం: పట్టణంలోని బీసీ వసతి గృహాలను ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ ఆదివారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి రుచి చూశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. చేగిరెడ్డి ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ

దేశానికే ఆదర్శంగా సచివాలయ వ్యవస్థ

- మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- పొదిలి, ఏలూరులో నూతన భవనాలు ప్రారంభం



పొదిలిలో హెల్త్ క్లినిక్ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నాగార్జునరెడ్డి, నాయకులు

పొదిలి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామ, వార్డు స్థాయిలో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పొదిలి నగర పంచాయతీ, ఏలూరులో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యేకు స్థానిక నేతలు, ప్రజలు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ముందుగా పొదిలి 2, 4, 5, 6వ సచివాలయాల పరిధిలో రూ.20.80 లక్షలతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఏలూరులో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్ శిలాఫలకాలను ఆవిష్కరించి ప్రారంభించారు. తదనంతరం ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, టి.సల్లూరు గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్ సాకారం చేశారని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థతో పాలన ప్రజలకు మరింత చేరువైందన్నారు. సంక్షేమ పథకాలు అందించడానికి, సమస్యల పరిష్కారానికి సచివాలయాలు కేరాఫ్‌గా మారయన్నారు. లక్షా 34 వేల మందికి ఒకేసారి ఉద్యోగాలు అందించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేదన్నారు. పారదర్శక పాలన అందిస్తూన్న జగనన్నను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ శ్రీధర్ రెడ్డి, ఏఈ మస్తాన్‌వలి, పార్టీ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేపీ రమణారెడ్డి, గుజ్జుల రమణారెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్‌బేగం, గొలమారి చెన్నారెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి, యక్కలి శేషగిరిరావు, కె.సుబ్బారావు, జి.శ్రీనివాసులు, గుజ్జుల గిరిబాబురెడ్డి, మండలపు శ్రీనివాసులు రెడ్డి, గూడూరి వినోద్, పులిగొర్ల శ్రీనివాసులు సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

భోగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



పెద్దారవీడులో శివలింగంకు అభిషేకాలు చేస్తున్న శివస్వాములు, అర్చకులు

పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడులో దుర్గా సమేత భోగేశ్వరస్వామి మూడో వార్షికోత్సవం సందర్భంగా శివాలయంలో అర్చకులు మేడవరం రాఘవేంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు. స్వామి వారికి ఉదయం గణపతి పూజ, అభిషేకం, చండీ హోమం, తదితర పూజలు చేసిన అనంతరం శివలింగంకు పూలతో ప్రత్యేకంగా అలంరించారు. సాయంత్రం శివస్వాములు మెట్లపూజ, భజన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి కాయకర్పూం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

క్రికెట్ జట్టుకు అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



ట్రోఫీతో ఎస్ఎస్ అగ్రి కాలేజీ విద్యార్థినులు



క్రికెట్ జట్టును అభినందిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు, ప్రజాప్రనిధులు

దర్శి: మంచి నైపుణ్యంతో క్రీడల్లో రాణించడం అభినందనీయమని నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. స్థానిక బూచేపల్లి నివాసంలో ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రథమ స్థానం పొందిన తాళ్లూరు మండలం నాగంబొట్లపాలెం టీంను ఆదివారం అభినందించారు. వారికి రూ.25వేలు ఆర్థిక సాయం అందించారు. శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు దర్శి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సర్పంచ్ సుబ్బారావు, దిశ కమిటీ మెంబర్ అనీల్ రెడ్డి పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం.. ఆంధ్ర ఆటల పోటీల్లో భాగంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో మొదటి సాధించి రాష్ట్ర స్థాయిలో ఆడేందుకు ఎంపికైన మండలంలోని నాగంబొట్లపాలెం క్రికెట్ జట్టుకు క్రీడాకారులను ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో క్రికెట్ క్రీడాకారులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని నైపుణ్యతను వెలికితీసేందుకు ప్రభుత్వం ఆడుదాం .. ఆంధ్ర ఆటల పోటీలు ఏర్పాటు చేసిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి క్రీడలపై ఉన్న మక్కువతో యువతకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో రూ. 35 వేలు, జిల్లా స్థాయిలో 60 వేలు ప్రోత్సాహక నగదును నాగంబొట్లపాలెం జట్టు సాధించిందన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో ఇదే ఉత్సాహంతో ప్రతిభ కనబరిచి గెలుపు సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. జిల్లా స్థాయిలో విజయం సాధించినందుకు గాను ఎంపీడీఓ కె. యుగకీర్తి క్రికెట్ టీం సభ్యులను ప్రోత్సహిస్తూ ఐదు వేల నగదును అందజేశారు. అనంతరం క్రికెట్ జట్టు కెప్టెన్ వేడికొల అశోక్‌రెడ్డితో పాటు క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, నాగంబొట్లపాలెం సర్పంచ్ చిమటా సుబ్బారావు, ఎంపీటీసీ వీరయ్య, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, క్రీడాకారులు కొనికి రామాంజి, చిరంజీవి, సుధాకరరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాలో ఎస్ఎస్ విద్యార్థుల ప్రతిభ

మార్కాపురం: ఆడుదాం ఆంధ్రాలో భాగంగా ఒంగోలులో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో స్థానిక ఎస్ఎస్ అగ్రికల్చర్, హార్టికల్చర్ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచినట్లు చైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి, ఫౌండర్ నాదెళ్ల సుబ్రహ్మణ్యం డీన్ డాక్టర్ ఆర్‌వీఎస్‌కే రెడ్డి తెలిపారు. విద్యార్థినులు యోగిత, గోపిక, చందన, పూజిత రెడ్డి, మాధురీ, స్వప్న, లక్ష్మీ ప్రసన్న, పూజిత, జాహ్నవిని అభినందించారు.